క్లుప్తంగా

సిద్ధరూడ స్వామికి విశేష పూజలు



పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

కోసిగి: మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో శ్రీసిద్ధరూడస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు చేసి, ఫల, పుష్పాలు సమర్పించి మహామంగళ హారతులు సమర్పించారు. సాయంత్రం స్వామి వారిని పల్లకిపై కొలువు దీర్చి మేళతాళాల మధ్య పురవీధుల మీదుగా ఊరేగించారు. యువకులు కొలాటాలు ఆడుతూ సందడి చేశారు.

ఉపాధి వేతనాలు చెల్లించాలని నిరసన



ఆదోని-మాధవరం రోడ్డుపై నిరసన తెలియజేస్తున్న ఉపాధి కూలీలు

ఆదోనిరూరల్: పెండింగ్‌లో ఉన్న 13 వారాల ఉపాధి వేతనాలు చెల్లించాలని, కరువు వల్ల రావాల్సిన వంద రోజుల అదనపు పని దినాలు ఇవ్వాలని మండలంలోని పాండవగల్ గ్రామ ఉపాధి కూలీలు గణేకల్ బస్టాండు వద్ద ఆదోని-మాధవరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సీఐటీయూ నేత కె.పాండు రంగ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.లింగన్న వారికి మద్దతు తెలిపారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ ఏడాది తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు లేకపోవడంతో వ్యవసాయ కూలీలు, రైతులు వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. స్థానికంగా ఉపాధి పనులు కల్పించాలని కోరారు. వివిధ సంఘాల నేతలు హనుమంతరెడ్డి, ఆంజనేయ, ఉసేని, లక్ష్మీనారాయణ, మునెమ్మ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

ఆదోని సెంట్రల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదోని పట్టణం ఫేయిత్ హోమ్‌లో ఉన్న అనాథ పిల్లల భోజనాలకు అవసరమైన సరుకులను పంపిణీ చేశారు. శుక్రవారం సంతేకూడ్లూరు గ్రామానికి చెందిన వీరేష్ తన మిత్ర బృందంతో కలిసి బియ్యం, పప్పు ధాన్యాలు, పండ్లను నిర్వాహకుడు డానియేల్ ప్రేమ్ కుమార్‌కు అందించారు. రవి, శంకర్, నవీన్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ వైఎస్సార్ ఆసరా



మాట్లాడుతున్న ఎంపీపీ అమరేష్

కౌతాళం: అర్హులందరికీ వైఎస్సార్ ఆసరా అందేలా చూడాలని ఎంపీపీ అమరేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వీఓఏలతో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీఓ సుబ్బారాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమాన్ని త్వరలోనే నిర్వహిస్తున్నామని ఆ జాబితాలో అర్హులైన వారందరికి ఈ పథకం వర్తించాలన్నారు. ఎలాంటి తప్పులు జరుగకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అర్హులైన వారందరికీ చేరవేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కోఆప్షన్ మెంబర్ మహబుబ్‌సాబ్, కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉరుసు ప్రారంభం

పత్తికొండ రూరల్: పత్తికొండ-ఆదోని రోడ్డులో కొలువైన సయ్యద్ షా అలీ అక్బర్ ఖాద్రి, సయ్యద్ షా అబ్దుల్ హమీద్ ఖాద్రి స్వాముల వారికి శుక్రవారం గంధం సమర్పణ చేసి ఉరుసు ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఏటా నిర్వహించే స్వామివారి ఉరుసు మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శనివారం ఉరుసు మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారుమని, ఆదివారం ఫతేహాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.



జెండాను ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ



ఆదోని: జిల్లా రెండో అదనపు జడ్జి పీజే సుధ



కోసిగి: సహకార సంఘం కార్యాలయం ఆవరణలో..



పెద్దకడబూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..



కౌతాళం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

రాజ్యాంగ స్ఫూర్తితో దేశాభివృద్ధి

- ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, బాలనాగిరెడ్డి
- ఘనంగా గణతంత్ర వేడుకలు
- రెపరెపలాడిన త్రివర్ణ పతాకం
- స్వాతంత్య్ర సమరయోధులకు నివాళులు

ఆదోనిటౌన్: భారత రాజ్యాంగం కల్పించిన స్ఫూర్తితో దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. ఎందరో మహానుభావులు, సమరయోధులు ప్రాణత్యాగం చేసి స్వాతంత్య్రం తీసుకొచ్చారని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, సర్దార్ వల్లభాయ్‌పటేల్, భగత్‌సింగ్ వంటి యోధులు దేశం కోసం ఎనలేని పోరాటాలు చేయడం వల్లనే రాజ్యాంగ ఫలాలు ప్రతిఒక్కరికీ అందుతున్నాయన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరయోధుల అడుగుజాడల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ వారి ఆశయాలను నెరవేరుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోలకల్ రేణుక, మంజుల, నాయకులు దేవా, తిమ్మప్ప, ఉసేన్‌సాబ్, తాయన్న, మహ్మద్, చిన్నఈరన్న, చిరంజీవి, లక్ష్మీకాంతరెడ్డి, ఏసేబు, ఎరుకల రాముడు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ రఘునాథ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, కౌన్సిలర్లు, ఉద్యోగులు జెండా వందనం చేశారు. ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆర్టీసీ డీపోలో డీఎం రఫిక్‌అహ్మద్, అసిస్టెంట్ మేనేజర్ రాఘవేంద్ర, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, స్త్రీ, మాతాశిశు ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఎందరో ప్రాణత్యాగాల ఫలితం

ఆదోనిరూరల్: ఎంతోమంది ప్రాణత్యాగాలతో దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. తన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జనవరి 26వ తేదీ సంపూర్ణ స్వాతంత్య్రాన్ని స్వీకరిస్తూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆదోని తహసీల్దార్ వెంకటలక్ష్మి, డీటీ రజనీకాంత్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ డీటీ వలీబాషా, వేణుసూర్య పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం వద్ద వెంకటలక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయంలో గీతావాణి జెండా ఆవిష్కరించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ జెండా వందనం చేశారు. సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్‌ఐలు శ్రీనివాసులు, చిన్నపీరయ్య ఆయా స్టేషన్లలో జెండా ఆవిష్కరించారు.

కోసిగి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ రుద్రగౌడ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, సర్కిల్ కార్యాలయంలో సీఐ ప్రసాద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ, ఆర్లబండ సహకార సంఘం కార్యాలయంలో సంఘం సీఈఓ రవికుమార్ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ మురళీ మోహన్ రెడ్డి, నాయకులు మహంతేష్ స్వామి, వీరేష్, మాణిక్యరాజు, ముకుంద కృష్ణమూర్తి, కోసిగయ్య పాల్గొన్నారు.

పెద్దకడబూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య, తహసీల్దార్ కార్యాలయంలో వీరేంద్రగౌడ్, ఎమ్మార్సీలో ఎంఈఓ రామమూర్తి, స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ మహేష్‌కుమార్, స్థానిక సచివాలయంలో సర్పంచ్ రామాంజినేయులు జెండాను ఎగురవేశారు. ముంబైలోని బాలల తెలుగు భాషాభివృద్ధి సమితి నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో కంబదహాల్ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విద్యార్థులకు ముంబై నుంచి అవార్డులు పోస్టు ద్వారా పంపించగా వాటిని హెచ్‌ఎం, ఉపాధ్యాయుడు సోమన్న అందజేశారు.

కౌతాళం: తహసీల్దారు కార్యాలయం వద్ద రామేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమరేష్, పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్బారాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సంతోష్ కుమార్, బాపురంలో సచివాలయం వద్ద సెబ్ సీఐ చెన్నరెడ్డి, సర్పంచ్ శిల్ప జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక మదినా మసీదు వద్ద జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ నరేంద్ర కుమార్‌రెడ్డి, విశ్వహిందు పరిషత్ జిల్లా కార్యదర్శి మారుతీమోహన్, ఖాదర్‌లింగస్వామి దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా హాజరయ్యారు.

ఆదోనిఅర్బన్: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శివనారాయణస్వామి, బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నేత దేశాయ్ చంద్రన్న జెండా వందనం చేశారు. నాయకులు జిందేసాయికుమార్, విజయ్ కృష్ణ, మలేకర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంకర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్ పాల్గొన్నారు.

ఆదోని సెంట్రల్: పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ మురళీ మోహన్ అధ్యక్షతన డీఎస్పీ శివనారాయణ స్వామి జెండాను ఎగురవేశారు. చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, పాల్గొన్నారు. అలాగే సెయింట్ ఆంథోని ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, అక్షరశ్రీ పాఠశాల, జ్యోతిర్మయి జూనియర్ కళాశాల, పురపాలక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జెండా వందనం చేశారు.




ఆదోని: జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మంత్రాలయం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



ఆదోని: జెండా వందనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్

మువ్వన్నెల రెపరెపలు

మంత్రాలయం: నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రాలయంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తుంగభద్ర జిల్లా పరిషత్ పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్నారు. ఎందరో స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని గుర్తు చేశారు. త్యాగమూర్తులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎరిషావలి, తహసీల్దార్ కార్యాలయంలో చంద్రశేఖర్, ఆయా గ్రామ సచివాలయాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో భీమారెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ్ పరమేష్, ఎస్‌ఐ కిరణ్‌బాబు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు మల్లికార్జున, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర పాల్గొన్నారు.



ఆదోని: ఆవోపా ఆధ్వర్యంలో..



ఆదోని: జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఎస్పీ



బదినేహాల్ జెడ్పీ పాఠశాలలో పావురాలను ఎగురవేస్తూ..



ఆదోని సెంట్రల్: ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ



నృత్యం చేస్తున్న విద్యార్థులు

అంగన్‌వాడీల విజయోత్సవ సభ




మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, హాజరైన అంగన్‌వాడీలు

ఆదోనిరూరల్: ఆదోని పట్టణంలోని భావసాగర కల్యాణ మండపంలో అంగన్‌వాడీల విజయోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాకృష్ణ, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఈరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయగా ప్రభుత్వం ముందుకొచ్చిందని తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కోశాధికారి బి.మహానందరెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, తిమ్మన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, వరలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

ఆది దంపతులకు పల్లకీసేవ

మహానంది: మహానంది క్షేత్రంలో కొలువైన కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు శుక్రవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతశర్మ, అర్చకులు ముందుగా స్థానిక అలంకార మండపంలో మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. స్వామి, అమ్మవార్లను పల్లకీలో కొలువు చేసి గణపతిపూజ, హారతిపూజలు, అలంకార పూజలు, బలిహరణ నిర్వహించారు. ఆలయ ప్రాకారాల్లో ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకున్నారు.

మహానందిలో భక్తుల సందడి

మహానందిలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. సెలవురోజు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు.

రంగోత్సవం పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ





బహుమతులు అందుకున్న విద్యార్థినులతో ఉపాధ్యాయులు,ట్యాబ్‌లు అందుకుంటున్న విద్యార్థులు

కోసిగి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు రంగోత్సవం పోటీల్లో ప్రతిభ కనబరిచారు. గురువారం స్థానిక పాఠశాలలో హెచ్‌ఎం నాగేశ్వరిదేవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి. మురళీ మోహన్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్, షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. గత ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు వివిధ విభాగాల్లో కలరింగ్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్ పోటీలు జరిగాయన్నారు. పాఠశాల నుంచి 385 మంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో 59 మంది ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు డ్రాయింగ్ మాస్టార్ కోటేశ్వరరావు శిక్షణ ఇచ్చారన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కోసిగి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పాఠశాలలో 155 మందికి ట్యాబ్‌లు వచ్చినట్లు హెచ్‌ఎం ఖలీల్ అహ్మద్ తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీ మోహన్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఈరన్న, పీడీ రాజారామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదోని బైపాస్ రోడ్డుకు భూమి పూజ

- రూ.241.99 కోట్లతో నిర్మాణ పనులు
- కల సాకారమైందన్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి




భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆదోనిటౌన్: ఎన్నో ఏళ్లుగా ఆదోనివాసులు ఎదురుచూస్తున్న స్వప్నం నేటితో నెరవేరింది. సుమారు 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. జేసీబీని నడుపుతూ పనులను ప్రారంభించారు. శుక్రవారం ఆలూరు రోడ్డులోని వైఎస్సార్ నగర్ పక్కనే బైపాస్ రోడ్డు పనులకు ఎమ్మెల్సీ మధుసూదన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. అర్ధాంతరంగా ఆగిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో పట్టణ ప్రజలు హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు.

నెలవేరిన హామీ

ఆదోనిలో ఆగిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. అధికారంలోకి వస్తే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గెలుపొందిన తర్వాత బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించారు. ప్రజా సంకల్ప యాత్రలో ఆదోనిలో బైపాస్ రోడ్డు పూర్తి చేస్తానని సీఎం మాట ఇచ్చారని, నేడు నిధులు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నారని పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిర్మాణానికి సంబంధించి రూ.241.99 కోట్లను విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. అందులో రూ.97.99 కోట్లు కేవలం రోడ్డు నిర్మాణానికేనని చెప్పారు. మిగిలిన రూ.144 కోట్లతో రైతులకు పరిహారం, దారి పొడవునా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలు, జంక్షన్‌ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. 24 నెలల్లో పనులు పూర్తి అవుతాయని చెప్పారు. మైనర్ బ్రిడ్జి ఒకటి, వీయూపీ, ఆర్వోపీ, పైప్ కల్వర్ట్స్ రెండు, బాక్స్ కల్వర్ట్స్ 12, మేజర్ జంక్షన్స్ రెండు, మైనర్ జంక్షన్ ఒకటి ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నికల ముందు ఆదోని ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చానని చెప్పారు. ప్రతిపక్షాల మాదిరిగా అధికారం కోసమే లేనిపోని కల్లిబుల్లి మాటలు చెప్పమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నగరూరు చంద్రశేఖర్‌రెడ్డి, వీరభద్రారెడ్డి, గోవిందు, మధుసూదనశర్మ, నాయకులు తిమ్మప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న రూరల్ ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డి

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని సిరాలదొడ్డి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని బావిలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం బయటపడింది. వివరాలు.. పట్టణంలోని పెద్దకమేలా ప్రాంతంలో వడ్డె శివకృష్ణ, పద్మావతి దంపతులు నివాసముంటున్నారు. ఉదయం పద్మావతి (31) ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లింది. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్లలో విచారించగా ఆచూకీ తెలియలేదు. సాయంత్రం సిరాలదొడ్డి సబ్‌స్టేషన్ సమీపంలోని వ్యవసాయ బావిలో మృతదేహాన్ని గమనించిన రైతులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆమె భర్త శివకృష్ణ రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ శరత్‌కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి బావి నుంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. ఆమె మృతికి కారణాలు తెలియలేదని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

31న తలనీలాల వేలంపాట

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో ఈ నెల 31వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు తలనీలాల వేలం పాట నిర్వహించనున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఏడాది పాటు తలనీలాలు పోగుచేసుకునే హక్కుల కోసం వేలంపాట నిర్వహిస్తామని పాటదారులు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.